నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శుక్రవారం 13 అక్టోబర్ 2023 FRIDAY, OCTOBER 13, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES



సిరిసిల్ల టౌన్: మొదటి బైపాస్ రోడ్డులోసభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రమణ, చిత్రంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

**ఈ నెల 15 నుంచే ఎన్నికల శంఖారావం**

# అధినేత వస్తున్నారహో..




- హుస్నాబాద్ గడ్డ నుంచే ప్రచారానికి శ్రీకారం
- మొదటి విడుత పూర్వపు జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నామినేషన్ల తర్వాత మిగిలిన నియోజకవర్గాల్లో..
- విజయవంతం కోసం బీఆర్ఎస్ శ్రేణుల సన్నాహాలు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ అభ్యర్థులు
- ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు

అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించి తమకు ఏ పార్టీ సాటి లేదని నిరూపించిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్, అదే ఊపుతో ఎన్నికల సమరాంగణంలోకి అడుగుపెట్టబోతున్నారు. తనకు రెండు సార్లు కలిసొచ్చిన హుస్నాబాద్ గడ్డ నుంచే మరోసారి శంఖారావం పూరించబోతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రజా ఆశీర్వాద సభలకు శ్రీకారం చుడుతున్న ఆయన, వచ్చే నెల 7లోపు పూర్వపు కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ సహా ఆరు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అధినేత సభలను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ జిల్లా శ్రేణులు ఇప్పటికే రంగంలోకి దిగాయి. సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ, భారీగా జన సమీకరణ చేసేందుకు దిశానిర్దేశం చేస్తున్నాయి. మరోవైపు గులాబీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, ప్రతిపక్ష పార్టీలు కలవర పడుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఖరారు కాకపోవడం, సీటు కోసం పదే పదే ఢిల్లీకి వెళ్లడం, టికెట్లు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు రావడంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్ర అసహనంలో మునిగిపోయాయి.

- కరీంనగర్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణప్రతినిధి)

**సీఎం కేసీఆర్ పర్యటన షెడ్యూల్**

| తేదీ | నియోజకవర్గం |
|---|---|
| అక్టోబర్ 15 | హుస్నాబాద్ |
| అక్టోబర్ 17 | సిరిసిల్ల |
| నవంబర్ 2 | ధర్మపురి |
| నవంబర్ 3 | కోరుట్ల |
| నవంబర్ 7 | మంథని, పెద్దపల్లి |

..మధ్యపేజీలో



## బీఆర్ఎస్ క్యాంపెయిన్ ఇన్‌చార్జిలు వీరే

| నియోజకవర్గం | ఇన్‌చార్జి |
|---|---|
| జగిత్యాల | ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ మంత్రి రాజేశంగౌడ్ |
| రామగుండం | మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు |
| మంథని | ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి |
| పెద్దపల్లి | రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ |
| చొప్పదండి | రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ |
| వేములవాడ | రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ |
| మానకొండూర్ | సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు |





మెట్‌పల్లి రూరల్: ఆత్మకూర్‌లో పార్టీలో చేరి, బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటూ ఏకగ్రీవంగా చేసిన తీర్మాన కాపీని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు అందజేస్తున్న చిన్నయాదవ సంఘం సభ్యులు

## కోరుట్లలో బీఆర్ఎస్ జోరు

- పెరుగుతున్న బలం.. బలగం • భారీగా ప్రతిపక్ష నాయకుల చేరిక
- తాజాగా జగ్గాసాగర్‌లో కండువా కప్పుకున్న కాంగ్రెస్, బీజేపీ నేతలు
- ఆహ్వానించిన కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

.. 8లో

## సంక్షేమమే మన ఎజెండా



మెట్‌పల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

- పథకాలే అస్త్రాలుగా ముందుకు సాగాలి
- అభివృద్ధిని ఇంటింటా వివరించాలి
- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు
- జగ్గాసాగర్‌లో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం
- ఆశీర్వదించండి.. అండగా ఉంటా : కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

.. IVలో



## నేను మీ బిడ్డను.. ఆశీర్వదించండి

- నిత్యం అందుబాటులో ఉంటా.. మరింత అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్, బీజేపీ పాలనలో జరిగింది శూన్యం
- వారి మాటలు నమ్మద్దు
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్

.. 8లో

కొడిమ్యాల: రామకిష్టాపూర్‌లో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే రవిశంకర్